ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
గురువారం 2 మే 2024


మహబూబాబాద్‌లో జరిగిన రోడ్ షోకు హాజరైన ప్రజలు, మాట్లాడుతున్న కేసీఆర్

ఉచిత బస్సు తప్ప.. అంతా ఉత్తుత్తే..

కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో హామీలేవీ నెరవేరడం లేదు

- మానుకోట జిల్లా ఉండాలంటే.. బీఆర్ఎస్ గెలవాలె..
- బస్సుయాత్ర, కార్నర్ మీటింగ్‌లో మాజీ సీఎం కేసీఆర్

మహబూబాబాద్, మే 1 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ దుష్ట పరిపాలనలో ఉచిత బస్సు తప్ప.. ఇతర హామీలేవి అమలు కావడం లేదని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న బస్సుయాత్ర బుధవారం సాయంత్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రం నుంచి రాత్రి 7.10గంటలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుంది. కానీ ఆయన ప్రచారంపై బుధవారం రాత్రి 8గంటల నుంచి 48 గంటల పాటు ఎన్నికల కమిషన్ నిషేధం విధించిన నేపథ్యంలో.. 7.20గంటలకు ఇందిరాగాంధీ సెంటర్‌కు చేరుకున్న ఆయన.. 14 నిమిషాల పాటు ప్రసంగించారు.

తాను మారుమూల గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్‌ను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేస్తే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎత్తివేస్తామని స్పష్టంగా చెబుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ బ్రేక్ వేయాలంటే లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. తన ప్రచారంపై 48 గంటల పాటు నిషేధం విధిస్తే.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు 96 గంటలు అవిశ్రాంతంగా పనిచేస్తారని కేసీఆర్ స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పాలనలో రైతులు నష్టపోతున్నారని, ఉచిత బస్సు పథకంతో ఆటోరిక్షా కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో ఈ ప్రాంతానికి ఎన్నడు నీళ్లు రాలేదని, కాళేశ్వరం కట్టిన తర్వాతనే వెన్నవరం కాలువల ద్వారా నీళ్లు వచ్చాయని వివరించారు. తెలంగాణకు న్యాయం చేసేందుకు తనగొంతులో ప్రాణం ఉన్నంత వరకు పోరాడుతానని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం గోదావరి నీళ్లను తీసుకుపోతోందని, సీఎం రేవంత్‌రెడ్డి మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. మహబూబాబాద్, డోర్నకల్, నర్సంపేటల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని, కరెంట్, భగీరథ పథకాలు ఎక్కడికి పోయాయయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గిరిజనులను గౌరవించలేదని, మహబూబాబాద్ ప్రాంతంలో సేవాలాల్ దేవాలయాన్ని బీఆర్ఎస్ పాలనలో నిర్మించామని, గిరిజనులకు రిజర్వేషన్లను కల్పించామని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ కార్నర్ మీటింగ్‌లో మహబూబాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోతు కవిత, ఎమ్మెల్సీలు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు డీఎస్.రెడ్యానాయక్, బానోత్ శంకర్‌నాయక్, హరిప్రియ, రేగ కాంతారావు, మానుకోట, ములుగు జడ్పీ చైర్‌పర్సన్‌లు అంగోతు బిందు, బడె నాగజ్యోతి తదితర నేతలు పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లడగడం సిగ్గుచేటు

- కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం..
- అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటీ, మే 1 : రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లడగడం సిగ్గుచేటని, ఇక రాముడిని ప్రతిష్ఠించాలంటే రాముడిని ఒక్కడినే కాకుండా సతీసమేతంగా విగ్రహ ప్రతిష్ఠాపన చేయాలని, కానీ నరేంద్రమోదీ బ్రహ్మచారి కాబట్టి సీతతో కాకుండా రాముడిని ఒక్కడినే ప్రతిష్ఠించారని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆక్షేపించారు. బుధవారం వరంగల్‌లోని ఓసిటీ క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. దేశంలో, సమాజంలో ముస్లింలు ఒక భాగమని, అలాంటిది ముస్లింల రిజర్వేషన్లు తీసివేయడం ఎందుకని ప్రశ్నించారు. మత రాజకీయాలు చేయడంలో బీజేపీ దిట్టని, బీజేపీ మళ్లీ వస్తే రజాకార్ల వ్యవస్థ వస్తుందన్న భయమేస్తోందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సరిగ్గా నాలుగు నెలలు కాలేదని.. అప్పుడే పథకాలు అమలు చేయలేదని విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఐదు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఆగస్టు 15లోపు కచ్చితంగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని, ఇప్పటికే ఐదు ఎకరాలలోపు ఉన్న రైతులకు 92 శాతం రైతుబంధు డబ్బులు పంపిణీ చేశామన్నారు. కాళేశ్వరం, మేడిగడ్డ నీరు వదలడంతో చాలా ప్రమాదకరంగా మారాయని, ఇప్పటికే వాటిపై విచారణ జరుగుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోబోతున్నామన్నారు. బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ చరిష్మా లేని అభ్యర్థులను పోటీలోకి దింపిందని, దీన్ని బట్టే ఆ పార్టీ వ్యూహం ఏమిటో అర్థమవుతుందన్నారు. రాబోయే ఎన్నికల లోపే బీఆర్ఎస్ ఖాళీ అయ్యే పరిస్థితి కనబడుతుండటంతో కేసీఆర్ అభద్రతా భావానికి లోనై ఏం మాట్లాడుతున్నారో తెలియని స్థితికి చేరుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామన్నారు. సమావేశంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, అధికార ప్రతినిధి చిప్ప వెంకటేశ్వర్లు, మహిళా సిటీ అధ్యక్షురాలు నారగోని స్వప్న, గోరంటాల రాజు, దాసరి రాజేష్, సిలువేరు శ్రీనివాస్, గుండేటి శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కడియం శ్రీహరి, పక్కన కావ్య

అరూరికి ఓటమి భయం..

- అందుకే చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు..
- ఎర్రబెల్లి, అరూరిని మడతబెట్టిన నియోజకవర్గాల ప్రజలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

7


మాట్లాడుతున్న అరూరి రమేష్

ఎన్నికల్లో ఆశీర్వదించండి..

- దళితులను ముట్టుకోని వ్యక్తి కడియం కావ్య
- పదవులు అనుభవించి కేసీఆర్‌కు కడియం వెన్నుపోటు
- వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కలెక్టరేట్, మే 1 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఎన్నికల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో హైదరాబాద్ నుంచి బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హోం ఓటింగ్, ఓటరు స్లిప్పుల పంపిణీ, వెబ్‌కాస్టింగ్‌పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో తుది ఓటరు జాబితా రూపొందించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందజేసినట్లు తెలిపారు. 769 మంది హోం ఓటింగ్‌లో పాల్గొంటున్నారని, ఈ నెల 3 నుంచి 8వరకు హోం ఓటింగ్ పూర్తి చేసేందుకు బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే 12వేల సిబ్బంది కోసం నియోజకవర్గాల ఆర్డీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 55 శాతం మంది ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లను ఏనుమాముల మార్కెట్ యార్డులో అబ్జర్వర్ల సమక్షంలో పరిశీలించి ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, డీఆర్వో శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వనారాయణ, రమేశ్, చంద్రశేఖర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.


దమ్మన్నపేట సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవుడిపై ఒట్లు.. కేసీఆర్‌పై తిట్లు..

- ఇదే సీఎం రేవంత్‌రెడ్డి పనితీరు
- అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- వర్ధన్నపేట మండలంలో సుధీర్‌కుమార్‌తో కలిసి ప్రచారం

వర్ధన్నపేట రూరల్, మే 1 : దేవుడిపై ఒట్టు వేసి కేసీఆర్‌ను తిట్టడమే సీఎం రేవంత్‌రెడ్డి నిత్యం పనిగా పెట్టుకున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎద్దేవా చేశారు. బుధవారం వర్ధన్నపేట మండలంలోని చెన్నారం, నల్లబెల్లి, ఉప్పరపెల్లి, రాంధాన్ తండా, కట్య్రాల, ఇల్లంద, బండౌతపురం, దమ్మన్నపేట, రామవరం, కొత్తపెల్లి గ్రామాల్లో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం కనపడిందని, కాంగ్రెస్ వచ్చాక ఆగం, అధోగతి కనిపిస్తోందని ఆరోపించారు. చల్లగా ముందుకు పోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మళ్లీ మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఒక ఉద్యమకారుడికి.. ఇద్దరు మోసగాళ్లకు మధ్య జరుగుతున్న ఎన్నికలు ఇవని గుర్తుచేశారు. తెలంగాణ కోసం గొంతెత్తి, తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ మాత్రమేనని, అందుకే పార్లమెంటులో బీఆర్ఎస్ గళం వినిపించడానికి గులాబీ దళం ఉండాలన్నారు. మార్పు అనగానే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని, కానీ, రుణమాఫీ, రైతుబంధు, మహిళలకు రూ.2500 వచ్చాయా.. అంటూ ప్రశ్నించారు. మార్పు కావాలని కోరుతున్న ప్రజలకు మార్పు రాలేదని, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించిందన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా రుణమాఫీ పేరిట రేవంత్‌రెడ్డి దేవుళ్లపై ఒట్లు వేసి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీలకు ఎందుకు ఓటు వేయాలో చెప్పకుండా దేవుడిపై ఒట్లు వేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీకి చేసిన మోసానికి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీజేపీలో చేరిన అరూరి రమేష్ సైతం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలను మోసం చేశాడని, వీరికి ఓటుతోనే సమాధానం చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ రాగానే రైతులు, నేతన్నల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. రోజు విద్యుత్ సరఫరాలో అంతరాయం, మోటార్లు కాలడం మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీ, కాంగ్రెస్‌ల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను నమ్మొద్దు : సుధీర్‌కుమార్

బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని వరంగల్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మారేపల్లి సుధీర్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారుడినైన తనను కేసీఆర్ పిలిచి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టడం సంతోషంగా ఉందన్నారు. కడియం శ్రీహరి, అరూరి రమేష్, పసునూరి దయాకర్‌లు బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని గుర్తుచేశారు. వీరిని పదేండ్ల పాటు అందలం ఎక్కించి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషించేలా చేస్తే తమ స్వార్థ రాజకీయాల కోసం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆగం చేశారని తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీకి మంచి రోజులు వస్తాయని, నాయకులు, కార్యకర్తలు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎంపీ అభ్యర్థిగా భారీ మెజారిటీతో గెలిపించేలా గులాబీ సైనికులు పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ మార్గం భిక్షపతి, వైస్ ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


దమ్మన్నపేటలో మాట్లాడుతున్న సుధీర్‌కుమార్



బుధవారం ఉష్ణోగ్రతలు

గరిష్ఠం : 43.5°C | కనిష్ఠం : 26.5°C

భద్రకాళిని దర్శించుకున్న ఐపీఎస్ అధికారులు

వరంగల్ కల్చరల్, మే 1: వరంగల్‌లోని చారిత్రక భద్రకాళి అమ్మవారిని ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులు బుధవారం దర్శించుకున్నారు. రక్షిత్‌రాజ్, ఉమాకాంత్, రాంకుమార్ గోపాల్, ఐఆర్ఎస్ అధికారులు ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ అధికారులు వారికి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. అర్చకులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శేష భారతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

- వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య
- మునిసిపల్ కమిషనర్‌తో కలిసి శిక్షణ శిబిరం పరిశీలన

వరంగల్ కలెక్టరేట్, మే 1: ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. హనుమకొండ ములుగు రోడ్‌లోని ఎల్బీ కళాశాలలో ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికాలకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని బుధవారం మునిసిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్వో ప్రావీణ్య మాట్లాడుతూ ఈ శిక్షణ అధికారులకు అత్యంత ముఖ్యమని, శిక్షణ పొందుతున్న సిబ్బందికి ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకుంటూ నేర్చుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్‌ల అమరిక తదితర అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. దీనికోసం మధ్యాహ్నం సెషన్‌లో ప్రాక్టికల్‌గా బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ల అమరిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామని, శిక్షణ పొందే అధికారులు ఓటు వినియోగానికి వీలుగా ఇక్కడే ఫెలిటిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు సైతం అమర్చడం జరుగుతుం దన్నారు. ఆయా రాజకీయ పార్టీలు, పోలింగ్ ఏజెంట్లు కూడా అందుబాటులో ఉండాలని సూచించారు. నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పీవో, ఏపీవోలకు బిట్స్ కళాశాలలో, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారికి బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో శిక్షణ ఇస్తున్నట్లు వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ఏఆర్వో, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ శిక్షణ పొందుతున్న అధికారులు మాక్ పోల్ నిర్వహణ తీరుపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సిబ్బంది 12(ఏ) ఫారం హెల్ప్ డెస్క్‌లో అందజేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉదయం 300 మంది, సాయంత్రం 300 మంది పీవోలు, ఏపీవోలు శిక్షణ పొందినట్లు తెలిపారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బాలకృష్ణ, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, డీఎల్ఎంటీలు కృష్ణారెడ్డి, కల్పన, ఏఎల్ఎంటీలు సందీప్‌కుమార్, కనకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎంలను పరిశీలిస్తున్న ఆర్వో ప్రావీణ్య

నా చావుకు సీఐ, ఎస్ఐ కారణం

- సూసైడ్ నోట్ రాసి అదృశ్యమైన వ్యక్తి
- నా భర్తను కాపాడండి : బాధితుడి భార్య


అదృశ్యమైన ప్రశాంత్

వరంగల్ క్రైం, మే1: తన చావుకు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ సీఐ జె.సురేష్, ఎస్ఐ ఎం.సురేష్‌తోపాటు మరో ఐదుగురు కానిస్టేబుళ్లు కారణమని ఆరోపిస్తూ వంగపహాడ్ గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి సూసైడ్ నోట్ రాసి అదృశ్యమవడం కలకలం రేపింది. గ్రామంలో తనకు వీరేశం అనే వ్యక్తి డబ్బులు ఇవ్వాల్సి ఉండగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళితే పోలీసులు విచక్షణారహితంగా కొట్టారని సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నాని పేర్కొంటూ ప్రశాంత్ మంగళవారం అదృశ్యమయ్యాడు. అయితే తన భర్తను కాపాడి పోలీసులపై చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తూ బాధితుడి భార్య మాధవి పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. సహాయం కోసం వెళితే హసన్‌పర్తి సీఐ, ఎస్ఐలు కొట్టడం వల్లనే అవమానం భరించలేక తన భర్త సూసైడ్ నోట్ రాసి ఎటో వెళ్లిపోయాడని ఆమె విలపించారు. తన భర్తకు ఏదైనా జరిగితే దానికి సీఐ, ఎస్ఐ బాధ్యత వహించాలని ఆమె తెలిపారు. కాగా, డయల్ 100ను దుర్వినియోగం చేశాడని సోమవారం హసన్‌పర్తి పోలీసులు ప్రశాంత్‌ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన విషయం తెలిసిందే. అదేరోజు సాయంత్రం నుంచి ప్రశాంత్ అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సమాజ సమస్యలపై వ్యాసరచనలు చేపట్టాలి

సుబేదారి, మే 1: సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై వ్యాసరచనలు చేపట్టాలని కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేష్ అన్నారు. సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగం అధ్యాపకుడు డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి వ్యవసాయ, విద్య, వైద్య సామాజిక రంగాలపై రాసిన వివిధ పత్రికల్లో ప్రచురితమైన వ్యాసాల సంపుటి పుస్తకాన్ని రూపొందించారు. ఈ పుస్తకాన్ని బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రమేష్ మాట్లాడుతూ.. సామాజిక శాస్త్రాల అధ్యాపకులకు సమాజంపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, సీనియర్ అధ్యాపకులు అంజనారావు, డాక్టర్లు కరుణాకర్, శ్రీధర్‌కుమార్, శేషు, శ్రీలత, మాధవి, రాంబాబు, సుచరిత, నాగయ్య, భిక్షపతితోపాటు రచయిత ఆదిరెడ్డి పాల్గొన్నారు.

10 జీపీఏ సాధించిన వారికి మోషన్ కళాశాలలో ఉచిత విద్య

వరంగల్ ఎడ్యుకేషన్, మే 1: పదో తరగతిలో 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు హనుమకొండ నయీంనగర్‌లోని రాజస్థాన్ కోట మోషన్ జూనియర్ కళాశాలలో రెండేళ్ల ఫ్రీ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు కళాశాల చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ పేర్కొన్నారు. ఐఐటీ, నీట్‌లకు విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అలాగే 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఐఐటీ, నీట్‌తో పాటు కళాశాల ఫీజులో 50 శాతం రాయితీని ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఐఐటీ, మెడికల్‌లో సీట్లు సాధించడమే లక్ష్యంగా నెలకొల్పిన రాజస్థాన్ కోట మోషన్ జూనియర్ కళాశాల యాజమాన్యం ప్రతిభ కలిగిన ఉత్తమ విద్యార్థులను గుర్తించి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగతా అన్ని వివరాలకు నయీంనగర్‌లోని మోషన్ జూనియర్ కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

మహిళ ఖాతా నుంచి డబ్బులు మాయం

హనుమకొండ టౌన్, మే1: మహిళ బ్యాంక్ ఖాతా నుంచి ఆమెకు తెలియకుండానే వేరే ఖాతాలోకి డబ్బులు బదిలీ అయ్యాయి. హనుమకొండ కిషన్‌పురలో నివాసం ఉంటున్న రజిని అనే మహిళ ఏప్రిల్ 26న ఉదయం బ్యాలెన్స్ చెక్ చేసుకోగా రూ.30,000 డ్రా చేసినట్లుగా చూపించింది. వెంటనే సంబంధిత బ్యాంకు మేనేజర్‌ను ఫోన్‌లో సంప్రదించగా సత్యం ఎంటర్‌ప్రైజెస్‌కు ట్రాన్స్‌ఫర్ అయినట్లుగా సమాచారం ఇచ్చాడు. కాగా, బాధితురాలు బుధవారం హనుమకొండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు పేర్కొనారు.

కాజీపేటలో పోలీసుల తనిఖీలో రూ.3.41 లక్షలు పట్టివేత

కాజీపేట, మే 1: లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసుల వాహనాలు తనిఖీ చేస్తుండగా తనిఖీలలో ఇద్దరు వ్యక్తులు సరైనపత్రాలు లేకుండా తరలిస్తున్న నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట డీజిల్‌కాలనీ చెక్‌పోస్టు వద్ద బుధవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ధర్మారం గ్రామానికి చెందిన లక్కాకుల సురేశ్ సరియైన పత్రాలు లేకుండా బైక్‌లో రూ.2,71,060 తరిలిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఇదే చెక్‌పోస్ట్ వద్ద వరంగల్‌కు చెందిన మిట్టపల్లి రాకేశ్, సరైన పత్రాలు లేకుండా తన బైక్‌లో రూ.70వేల 800 తరలిస్తుండగా పట్టుపడ్డారు. నగదు స్వాధీనం చేసుకుని అధికారులకు అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

అరూరికి ఓటమి భయం

అందుకే చిల్లర మాటలు మాట్లాడుతున్నాడు ● ఎర్రబెల్లి, అరూరిని మడతబెట్టిన నియోజకవర్గాల ప్రజలు : ఎమ్మెల్యే కడియం శ్రీహరి

వర్ధన్నపేట రూరల్, మే 1 : వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యానించారు. బుధవారం వర్ధన్నపేట పట్టణంలోని ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కమిటీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బూత్ కమిటీలే పార్టీకి పునాదులని, రానున్న రోజుల్లో కార్యకర్తలు కష్టపడి పని చేయాలన్నారు. బీజేపీతో పదేండ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్ని రంగాల్లో విధ్వంసం జరిగిందని ఆరోపించారు. కడియం కావ్య నియోజకవర్గ పరిధిలోని పర్వతగిరి గ్రామంలోనే పుట్టి పెరిగిందని, చదువుకుని మళ్లీ వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యురాలిగా పనిచేసిందని గుర్తుచేశారు. ఈ ప్రాంత ప్రజల కష్ట సుఖాలు తెలిసిన కావ్యను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.

పార్లమెంటు అభివృద్ధిని మరిచి వ్యక్తిగత విమర్శలు చేస్తున్న అరూరికి ప్రజలే గుణపాఠం చెబుతారని తెలిపారు. వంద శాతం కడియం కావ్య లోకలేనని స్పష్టం చేశారు. రైతుల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వాళ్లతో కలిసి ఫెన్సింగ్‌లు వేసిన ఘనత రమేష్‌దని గుర్తు చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అరూరి రమేష్ మండలానికో గెస్ట్ హౌస్ నిర్మించుకున్నాడని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తిలో ఎర్రబెల్లి దయాకర్‌రావును, వర్ధన్నపేటలో అరూరి రమేష్‌ను ప్రజలు మడతపెట్టి కొడితే దిమ్మ తిరిగి పోయిందని ఎద్దేవా చేశారు. మనుమరాలు వయసున్న అమ్మాయి చేతిలో ఓడిపోయిన ఎర్రబెల్లి ఇంకా సిగ్గులేకుండా నియోజకవర్గంలో తిరుగుతూ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన మేనిఫెస్టోను తీసుకువచ్చిందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద మహిళలకు రూ.లక్ష అందించడం ఖాయమన్నారు. కిసాన్ న్యాయ్ పేరుతో రైతులను ఆదుకుంటామని, పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తామని హామీ ఇచ్చారు.

అరూరి అకృత్యాలు అన్నీ ఇన్నీ కావు : కడియం కావ్య

వర్ధన్నపేట ఎమ్మెల్యేగా ఉండి అరూరి రమేష్ చేసిన అకృత్యాలు అన్నీ ఇన్నీ కావని వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విమర్శించారు. అరూరి రమేష్ చేసిన అవినీతి, అక్రమాలు, అకృత్యాలు, భూకబ్జాలు ప్రజలందరికీ తెలుసని, మళ్లీ ఓట్ల కోసం వస్తున్న రమేష్‌కు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. బీజేపీ రైతుల సంక్షేమాన్ని మరిచి కార్పొరేట్ సంస్థల కోసం పనిచేస్తోందని ఆరోపించారు. బీజేపీకి ధన బలముంటే, కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం ఉందన్నారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే అరూరి రమేష్ బీజేపీ పంచన చేరాడని తెలిపారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో వసతులు లేక ఇబ్బందులు పడుతున్నా, ఏనాడూ ఎమ్మెల్యేగా ఉండి పట్టించుకోలేదని ఆరోపించారు. కరోనా క్లిష్టకాలంలో సైతం ఇక్కడి ప్రజలకు తాను సేవ చేశానని, మీరు ఆశీర్వదిస్తే వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.

అనంతరం వర్ధన్నపేట పట్టణానికి చెందిన వంద మంది బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నేత కత్తి వెంకటస్వామి, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, మునిసిపల్ చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ, మాజీ జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి కడియం కావ్య, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కావ్యకు పలువురి మద్దతు

హనుమకొండ సిటీ/వడ్డెపల్లి: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టరు కడియం కావ్యకు తెలంగాణ మైనారిటీ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అఖిల్ పాషా మద్దతు తెలియచేశారు. బుధవారం హనుమకొండలోని కడియం కావ్య నివాసంలో సమాఖ్య ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ మజహర్ హుస్సేన్, మహ్మద్ అబిద్ నవాజ్, నూర్జహాన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

అలాగే కడియం కావ్యకు సంపూర్ణ మద్దతును తెలుపుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ పేర్కొన్నారు. బుధవారం బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర కన్వీనర్ నల్లాల కనకరాజు, వైస్ చైర్మన్లు అనిల్, నాను మాట్లాడారు. ఈ సమావేశంలో జంగం బాబురావు, రాజకొమురయ్య, ఐలయ్య, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఇండోర్ స్టేడియంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న లోక్ సభ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, కడియం శ్రీహరి

జేఎన్ఎస్‌లో కావ్య ఎన్నికల ప్రచారం

హనుమకొండ చౌరస్తా, మే 1: వరంగల్ లోక్‌సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్, ఔట్ డోర్ స్టేడియంలో మార్నింగ్ వాకర్స్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలసి హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మార్నింగ్ వాకింగ్ పాల్గొని వాకర్స్‌ను కలసి ముచ్చటిస్తూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి మారు పేరు అని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజాపాలన అందుబాటులోకి వచ్చిందని కొనియాడారు. కేంద్రంలో రాహుల్ గాంధీ సారథ్యంలో దేశ ప్రజలకు మంచి పాలన అందనుందని తెలిపారు. నిత్యం ప్రజల మధ్యలో అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని వాకర్స్‌ను కోరారు. ప్రచారంలో భాగంగా సరదాగా క్రీడాకారులతో కలిసి ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ ఆడి ఆకట్టుకున్నారు. అంతకుముందు బాలసముద్రంలోని కూరగాయల మార్కెట్‌లో ఎన్నికల ప్రచారంలో కావ్య పాల్గొని కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ మేరకు మార్కెట్‌లో ఉన్న వ్యాపారులు కావ్యకు మద్దతూ ప్రకటిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కిరిబిక్కిరి

ఎండల తీవ్రత, ఉక్కపోతతో జనం విలవిల

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 45.6డిగ్రీల సగటు ఉష్ణోగ్రత

హనుమకొండ (ఆంధ్రజ్యోతి) / ములుగు/ భూపాలపల్లి టౌన్/ జనగామ కల్చరల్ / మహబూబాబాద్ రూరల్, మే 1 (ఆంధ్రజ్యోతి) :ఎండల తీవ్రత మరింత పెరిగింది. ఎండతీవ్రతకు తోడు వడగాలులు, ఉక్కపోతకు జనం విలవిలలాడుతున్నారు. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక పగటి ఉష్ణోగ్రత 45.6 డిగ్రీల సగటు ఉష్ణోగ్రత నమోదైంది. బుధవారం ములుగు జిల్లాలో అత్యధికంగా 45.6 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత నమోదవగా వరంగల్‌లో 45.4 డిగ్రీలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 45.3 డిగ్రీలు, జనగామలో 45.3 డిగ్రీలు, మహబూబాబాద్‌లో 45.1 డిగ్రీలు, హనుమకొండలో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవగా వీటిలో అయిదు జిల్లాలు ఉమ్మడి వరంగల్ పరిధిలోనే ఉన్నాయి. ఉష్ణోగ్రతలు అంతకంతకు పెరుగుతుండడంతో వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేయగా.. ఈ అయిదు జిల్లాలు ఆ జాబితాలో ఉన్నాయి. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో 45డిగ్రీలు దాటి ఎండల తీవ్రత ఉండడం వందేళ్లలో ఇదే మొదటి సారి అని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. 1921లో ఈ స్థాయిలో ఎండలు రికార్డు అయ్యాయని, ఆ తర్వాత ఏప్రిల్ నెలలో 45 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదవలేదని, సాధారణంగా ఏప్రిల్‌లో 40 నుంచి 41డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదు అవుతుంటాయని, ఈ సారి మాత్రం ఇందుకు భిన్నంగా ఏప్రిల్ మొదటి వారం నుంచే ఎండలు 41 డిగ్రీలు దాటాయని చెబుతున్నారు.

ఉడికిపోతున్న ఏజెన్సీ మండలాలు

వేసవి తీవ్రతతో ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండలాలు ఉడికిపోతున్నాయి. కొద్దిరోజులుగా 45డిగ్రీలకు పైబడి ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా బుధవారం ఏకంగా 46డిగ్రీలు దాటింది. మంగపేట మండలం మల్లూరులో 46.5, వెంకటాపురం(నూగూరు) మండలం ఆలుబాకలో 46డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని అధికారులు తెలిపారు. అలాగే తాడ్వాయి మండలం మేడారంలో 44.4, వాజేడు మండలం ధర్మవరంలో 44.3, వెంకటాపూర్(రామప్ప)లో 44.2, ములుగు మండలం ఖాసిందేవిపేటలో 44, ఏటూరునాగారంలో 43.8, గోవిందరావుపేటలో 43.5, కన్నాయిగూడెంలో 42.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆరంజ్ జోన్ నుంచి రెడ్ జోన్‌లోకి వచ్చింది. నిన్న మొన్నటి వరకు 43 డిగ్రీల ఉష్ణోగ్రత ఉన్న మండలాల్లో బుధవారం 45 డిగ్రీలు దాటింది. చిట్యాల మండల కేంద్రంలో 45.5డిగ్రీలు, మల్హర్ మండలంలోని తాడిచర్లలో 45.3, రేగొండ మండలంలోని గోరికొత్తపల్లిలో 45.3, అలాగే గణపురంలోని చెల్పూరులో 45.1 డిగ్రీలు, మొగుళ్లపల్లిలో 44.8 డిగ్రీలు నమోదవగా మిగిలిన మండలాల్లోనూ 45 నుంచి 42డిగ్రీల మేర ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరోవైపు జనగామ కూడా రెడ్‌జోన్‌లోకి వెళ్లింది. బుధవారం గరిష్ఠంగా 45.6డిగ్రీల సగటు ఉష్ణోగ్రత నమోదైంది. చిలుపూర్, జఫర్‌గడ్ మండలాల్లో 45.6, జనగామలో 45.0 డిగ్రీలు నమోదైంది.

వడదెబ్బతో ముగ్గురి మృతి

వడదెబ్బ బారిన పడి ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ మండలం ముడుపుగల్‌లో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన మేరుగు నారాయణ (75) ఎండతీవ్రత, వడగాలుకు అనారోగ్యం పాలై.. బుధవారం పరిస్థితి విషమించి ఇంటివద్దే మృతిచెందాడు. జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డకు చెందిన మహ్మద్ మొయినొద్దీన్ (52) అనే కూలీ రోజూలాగే బుధవారం కూడా పనికి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చి కుప్పకూలిపోయాడు. జిల్లా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. అలాగే కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామానికి చెం దిన పత్తిపాక రమేష్(48) అనే చిరువ్యాపారి రోజూలాగే దుస్తులు అమ్మి మంగళవారం అస్వస్థతకు గురవగా ఆసుపత్రికి తరలించారు. కానీ ఆయన అప్పటికే మృతిచెందాడు.



మండే ఎండ.. పచ్చి గడ్డే అండ

ఎండలు మండుతున్నాయి... రోజురోజుకు ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. బయటకు రావాలంటేనే జనం బెంబెలెత్తుతున్నారు. ఇక ఇళ్లలో ఉండే వారు ఉక్కపోతకు అల్లాడుతున్నారు. ముఖ్యంగా రేకుల ఇళ్లలో నివాసం ఉండే వారి పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ క్రమంలో హనుమకొండ న్యూశాయంపేట వద్ద రేకుల షెడ్డులో నివాసం ఉంటున్న ఓ కుటుంబం భానుడి ప్రతాపం నుంచి కొంత ఉపశమనం పొందేందుకు ఇలా వారు నివాసం ఉంటున్న రేకుల కప్పుపై పచ్చని జమ్మి గడ్డిని వేసుకున్నారు.

ఫోటో : 'ఆంధ్రజ్యోతి' స్టాఫ్ ఫొటోగ్రాఫర్, వరంగల్

లోక్‌సభ ఎన్నికల్లో ఆశీర్వదించండి..

- దళితులను ముట్టుకోని వ్యక్తి కడియం కావ్య
- పదవులు అనుభవించి కేసీఆర్‌కు కడియం వెన్నుపోటు
- వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్
- ఏనుగల్లు, పర్వతగిరిలో కార్నర్ మీటింగ్‌లు

పర్వతగిరి, మే 1: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని వరంగల్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని ఏనుగల్లు, పర్వతగిరిలో బీజేపీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లను నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన ర్యాలీలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. జై బీజేపీ.. జై అరూరి.. నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు తనను రెండు సార్లు ఎమ్మెల్యేగా ఆశీర్వదించారని, ప్రస్తుతం మీ ఇంటి బిడ్డగా పార్లమెంట్ సభ్యుడిగా ఆశీర్వదించాలని కోరారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడినై తాను బీజేపీలో చేరానని, తనతో పాటు అనేక మంది మూడోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఓడించడానికి ఎన్ని కుట్రలు చేశారో ప్రజలకు తెలుసని, ప్రస్తుతం ఆ కుట్రలను పటాపంచలు చేయాలన్నారు. తనను ఓడించడం కోసం కడియం శ్రీహరి అనేక ప్రయత్నాలు చేశాడని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలకు కన్నీళ్లు మిగిల్చాయన్నారు. హామీలు అమలు చేసే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని, కాంగ్రెస్ పార్టీ నేతలు వచ్చి కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లడుగుతారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు.

కడియం శ్రీహరి కుమార్తె కావ్యకు రేవంత్‌రెడ్డి ఎందుకు టికెట్ ఇచ్చాడో కాంగ్రెస్ నేతలు ఆలోచన చేయాలని అరూరి రమేష్ కోరారు. కాంగ్రెస్‌లో కష్టపడ్డ దళితులు లేరా అని ప్రశ్నించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్ పార్టీ నేతల మీద లేని స్కాంలు లేవన్నారు. వర్ధన్నపేట ఆస్పత్రిలో కడియం కావ్య డాక్టర్‌గా పని చేసిందని, ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన దళితులను కనీసం ముట్టుకుని వైద్యం చేయలేదని విమర్శించారు. ఊసరవెల్లిలాగా రంగులు మార్చే వ్యక్తి కడియం శ్రీహరి అని, పదవులు అనుభవించి కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. తాటికొండ రాజయ్య, పసునూరి దయాకర్‌తో పాటు తనను సైతం బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లగొట్టింది కడియం శ్రీహరి అని ఆరోపించారు. పదేళ్లు వర్ధన్నపేటకు ఎమ్మెల్యేగా ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, అవి మీ కళ్ల ముందే ఉన్నాయని తెలిపారు. మోదీ నేతృత్వంలో దేశం అభివృద్ధి చెందుతోందని, అభివృద్ధి చేసే బీజేపీకే ఓటు వేసి మళ్లీ పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. మే 13వ తేదీన అందరూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు బీజేపీ ఇన్‌చార్జ్ ఎర్ర బెల్లి ప్రదీప్‌రావు, జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కుడికాల శ్రీధర్, జిల్లా నాయకులు గాడిపెల్లి రాజేశ్వర్‌రావు, బన్న ప్రభాకర్, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు ఏకాంతం గౌడ్, నరేందర్ వర్మ, రంగు కుమార్ గౌడ్, రంగు రజిత, లక్ష్మీనారాయణ, బొట్ల మధు తదితరులు పాల్గొన్నారు.



పర్వతగిరిలో దివ్యాంగురాలితో మాట్లాడుతున్న అరూరి రమేష్



ఏనుగల్లులో ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

స్టేషన్‌ఘన్‌పూర్, మే 1 : మాదిగలకు ద్రోహం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌కు మాదిగలు, మాదిగ ఉపకులాలు ఓటు వేసి గెలిపించాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాదిగల అండతో రాజకీయంగా ఎదిగిన కడియం శ్రీహరి.. మాదిగలను రాజకీయంగా అణగదొక్కుతూ వారి రాజకీయ భవిష్యత్తును సమాధి చేస్తున్నాడని అన్నారు. కడియంకు బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే మాదిగలకు, మాదిగ ఉపకులాలకు మేలు జరుగుతుందన్నారు. బీజేపీ గెలిస్తే మాదిగల అనేక ఏళ్ల సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకుడు పుట్ట రవి, నియోజకవర్గ ఇన్‌చార్జి చాడ ఏలియా, నాయకులు గాదె శ్రీధర్, రడపాక ఆదాం, గాదెపాక మహేందర్, గంగాధర్, రవీందర్, గాదె కుమార్, మేడ యాకస్వామి, అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంద కుమార్



కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరుతున్న కార్పొరేటర్

బీఆర్‌ఎస్‌కు భారీ షాక్

▸▸ బీజేపీలో చేరిన కార్పొరేటర్ గందె కల్పననవీన్

మిల్స్‌కాలనీ, మే 1 : నగరంలో బీఆర్‌ఎస్‌కు పార్టీకి మరో కార్పొరేటర్ షాక్ ఇచ్చారు. నగరంలోని 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ బీఆర్‌ఎస్ పార్టీని వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కార్పొరేటర్ గందె కల్పన నవీన్‌కు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బ్యాలెట్ యూనిట్ల పరిశీలన

వరంగల్ కలెక్టరేట్, మే 1: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లను ఉపయోగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. బుధవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌లో అదనంగా స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్లచే మొదటి దశ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి దశ చెకింగ్ పూర్తయిన తర్వాత రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించి జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, తహసీల్దార్ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్, కాంగ్రెస్, బీఎస్‌పీ, వైఎస్‌ఆర్‌సీపీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు రాజేష్, అనిల్‌కుమార్, రజినీకాంత్, కుసుమ శ్యాంసుందర్, ఫైజుద్దీన్, వినోద్‌కుమార్, ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అబ్జర్వర్లు

వరంగల్ కలెక్టరేట్, మే 1 : వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.దిలీబన్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాటిక్ సర్వెలెన్స్, వీడియో సర్వెలెన్స్ బందాల లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించి కంట్రోల్ రూమ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. సమగ్ర కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పలు సూచనలు చేశారు. 1950 టోల్‌ఫ్రీ నెంబరు 143 ఫిర్యాదులు, సి-విజిల్ ద్వారా 41, సోషల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 1, రాత పూర్వకంగా 3, ఎన్‌జీఎస్ పోర్టల్ ద్వారా మొత్తం 817 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించినట్లు నోడల్ అధికారి వివరించారు. అనంతరం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.దిలీబన్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, పుష్ప, సంజీవరెడ్డి, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలి

▸▸ కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు స్వాగత్ రణ్వీర్ చంద్

వరంగల్ కలెక్టరేట్, మే 1 : పోలింగ్ రోజు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటింగ్ జరగడంలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ అన్నారు. బుధవారం హనుమకొండ ములుగు రోడ్‌లోని ఎల్‌బీ కళాశాల ఆడిటోరియంలో మైక్రో అబ్జర్వర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని సందర్శించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్వాగత్ రణ్వీర్ చంద్ మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లకు కేటాయించిన పోలింగ్ కేంద్రంలోని ప్రతి అంశాన్ని సునిశితంగా పరిశీలించాలని, విధులను అంకితభావం నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ఆరంభం నుంచి ముగిసే వరకు జరిగిన సంఘటనలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని, ఓటింగ్ తర్వాత ఓటరు తాను ఎవరికి వేశాననే విషయాన్ని బయటపెట్టకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బాలకృష్ణ, కల్పన, ఎల్‌డీఎం రాజు, డీఎల్‌ఎంటీ పాల్గొన్నారు.

కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

మట్టెవాడ, మే 1: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాస్ గుప్తా, రాష్ట్ర కార్యదర్శి తొనుపునూరి వీరన్న అన్నారు. వరంగల్‌లోని వైశ్య ఫెడరేషన్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. జిల్లా, మండల, గ్రామ కమిటీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మద్దతు తెలుపాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. సమావేశంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు మధు, జిల్లా ఇన్‌చార్జ్ బిజ్జాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడవెల్లి సురేశ్, ఇరుకుల్ల రమేశ్, ఐత ప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షురాలు వల్లాల శైలజ, ఎలగందుల శ్రీధర్ పాల్గొన్నారు.

ఘనంగా మేడే ఉత్సవాలు

వరంగల్ సిటీ, మే 1: నగరంలో మే డే వేడుకలను బుధవారం కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. మే డే స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ (బీఆర్‌టీయూ) అనుబంధ వరంగల్ జిల్లా అధ్యక్షుడు బోగి సురేష్ అన్నారు. వరంగల్ లక్ష్మీపురం పండ్ల మార్కెట్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గుమస్తా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి సులగం వేణుగోపాల్ ఆవిష్కరించారు. కూరగాయల మార్కెట్‌లో హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షుడు గట్టి గొప్పుల సాంబయ్య జెండా ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో పుప్పాల రాజేందర్, మంద దేవేందర్, బొట్టు వేణు, తొగరు రమేష్, సదానందం, పెసరు కుమారస్వామి, భిక్షపతి, చీకటి కుమార్, జుట్టు రాములు, రాజయ్య, సారయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

● ఖిలావరంగల్ : మేడే పోరాట స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాడుదామని సీపీఐ రాష్ట్ర నాయకుడు వెంకట్రాములు అన్నారు. శివనగర్‌లోని తమ్మెర భవన్‌లో జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షతన ఎర్రజెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శి ఎస్‌కె బాషుమియా, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, ఖిలావరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్, సంగి ఎలేందర్, నాయకులు లాదెల్ల శరత్, జన్ను రవి, చిట్యాల సువర్ణ, ఎన్.వెంకటాద్రి, సంద్ర కుమార్, యాకూబ్ పాల్గొన్నారు. అలాగే ఖిలావరంగల్, మధ్యకోట, పెట్రోల్ పంపు, నక్కలపెల్లి, నల్లకుంట తదితర ప్రాంతాల్లో మేడే వేడుకలను జరుపుకుని ఎర్ర జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్లబాలరాజు, సీపీఐ-ఎంఎల్ నాయకులు బన్న నర్సింగం, జయబాబు, ఎమ్డీ.అక్బర్, గద్దల ప్రభాకర్, ఏలియా, రాజు, మన్సూన్, నారాయణ, కరుణాకర్, కృష్ణ, హరిబాబు పాల్గొన్నారు.

తూర్పుకోటలో బిల్ల సుధాకర్ స్థూపం వద్ద ఎర్ర జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, నాయకులు తగరం వేణు, మేకల అశోక్, మైకేల్, ఎల్లయ్య, శేఖర్,వేణు, భిక్షపతి, రవిందర్, రాజేష్, పాల్గొన్నారు. అండర్‌బ్రిడ్జి వద్ద ఏఐటీయూసీ నాయకుడు పనాస ప్రసాద్, ఖిలావరంగల్, పెట్రోల్‌పంపు వద్ద ఐఎఫ్‌టీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పసునూటి రాజు ఎర్ర జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు కంజర్ల బాబు, కుసుమ రమేష్, కుమార్, సురేష్, గణేష్, కిషన్, బి.నర్సింగరావు, పాణి, ఎస్.మోహన్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్ర జెండాలు

● గిర్మాజిపేట : వరంగల్‌లోని సీకేఎం ప్రభుత్వ ఆస్పత్రి, ఎంసీపీఐ(యు) జిల్లా కార్యాలయంలో ఎర్ర జెండాలను ఎగురవేసి మే డే నిర్వహించారు. సీకేఎం ఆస్పత్రి ఆవరణలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జి.రమేష్ ఎర్రజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు యాకుబ్, కుమార్, విక్టోరియా సుమలత, సీకేఎం ఆస్పత్రి అవుట్ సోర్సింగ్ సిబ్బంది యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగవెల్లి శంకర్, శోభ, రాజు, శ్రీనివాస్ బాబు, దేవి, సక్కుబాయి, శోభ, రజిత, సుధాకర్, అనిత, సులోచన, త్రివేణి, స్వప్న, అనిత, స్వరూప పాల్గొన్నారు. అలాగే అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఎంసీపీఐ(యు) జిల్లా కార్యాలయం ఓంకార్ భవన్‌లో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ ఎర్ర జెండా ఎగురవేశారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నాయకులు నగేష్, మల్లికార్జున్, నరసయ్య, ఐలయ్య, ప్రభాకర్, ప్రేమలత, రవి, కొమురయ్య, గోవర్ధన్ రాజు పాల్గొన్నారు.

● వరంగల్ చౌరస్తా : కార్మికులు రోజుకు 8 గంటల పనిదినం హక్కును సాధించుకున్న రోజు మే డే అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. వరంగల్ చౌరస్తా, బీట్ బజార్, బట్టల బజార్, దుర్గేశ్వరాలయం వీధి, జేపీఎన్ రోడ్డు ప్రాంతాల్లో మే డే జెండావిష్కరణలు జరిగాయి. వరంగల్ చౌరస్తాలో గుమాస్తా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో రామస్వామి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో శంకర్, యాదగిరి, ప్రభాకర్, రవీందర్, మహబూబ్, వాణి, కవిత, ఉపేందర్, మునిసిపల్ యూనియన్ కార్యదర్శి జన్ను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

● పోచమ్మమైదాన్ : గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ ఆరెపల్లిలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను షిభారాణి, కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్‌కుమార్, బుద్దె పెద్దన్న, షేక్ ఆదాం, అరవింద్, మేకల కుమార్, రహీమొద్దీన్ పాల్గొన్నారు. అలాగే నగరంలో కొత్తవాడలో 80 ఫీట్ రోడ్డు వద్ద మే డే వేడుకలు నిర్వహించారు. చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడు చిప్ప వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దామెర సర్వేష్, దామెర రాజ్‌కమల్, దువ్వల రవి, పిట్ట రాములు, మండల శంకర్, సామల పాపయ్య, రాయిని శ్రీనివాస్, సిరబోయిన రాజు, అడెపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● గీసుగొండ : మండలంలో మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గీసుగొండ, గంగదేవిపల్లి, విశ్వనాథపురం, ధర్మారం, శాయంపేట, అనంతారం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రకళ, బ్రహ్మచారి మల్లయ్య, అయిలయ్య, తిరుపతి, వెంకన్న, రాజయ్య, కొమురయ్య, సోమయ్య సీపీఐ నాయకులు వీరగోని శంకరయ్య పాల్గొన్నారు. ఎంసీపీఐ ఆధ్వర్యంలో మచ్చాపూర్, గంగదేవిపల్లి, విశ్వనాథపురం, కొమ్మాల, బొడ్డుచింతలపల్లి, మొగిలిచర్ల, పోగుల ఆగయ్యనగర్‌లో నిర్వహించిన వేడుకల్లో గోనె కుమారస్వామి, కంకనాల మల్లికార్జున్, కందికొండ కుమారస్వామి, కనకం సంధ్య, కొమురెల్లి, బుచ్చయ్య, సరిత, లక్ష్మి, హేమలత, కీర్తన, స్వప్న పాల్గొన్నారు. గొర్రెకుంట ప్రగతి పారిశ్రామిక వాడలో సామిల్ కార్మికులను ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ నమిండ్ల క్లైమెంట్ సన్మానించారు. కుమార్, ఆనందం పాల్గొన్నారు.



లక్ష్మీపురం పండ్ల మార్కెట్‌లో జెండా ఆవిష్కరిస్తున్న బోగి సురేష్



శివనగర్ తమ్మెర భవన్‌లో జెండా ఎగురవేస్తున్న వెంకట్రాములు



గీసుగొండలో కార్మిక జెండా ఆవిష్కరిస్తున్న చంద్రకళ

● సంగెం : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సంగెంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుపాకి రాజు పతాకాన్ని ఎగుర వేసి కార్మికుల ఐక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండి.ఇస్మాయిల్, గోనె రాంచంద్రం, సమ్మయ్య బానోతు రమేష్, శ్రావణ్‌బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు. పల్లార్‌గూడ గ్రామంలో ఏఐసీటీయూ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను జరుపుకున్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోడేటి బాబు, బొమ్మ సాంబయ్య, నూనావత్ శ్రీనివాస్, పోడేటి రాజు, రాజేష్, మల్లేశం, అశోక్, ప్రవీణ్, మధు, సలీం, రాములు, ఆబీదు, లక్ష్మణ్, గుంషావలి తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి ఆత్మహత్య

గిర్మాజిపేట, మే 1 : వరంగల్ ఉర్సు గుట్ట సమీపంలోని ఫ్లైఓవర్ కింద డౌన్ లైన్‌లో రైలు కిందపడి కొంగర తేజేశ్వర్(27) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ జీఆర్‌పీ సీఐ జి.నరేష్ తెలిపారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన ప్రయివేట్ ఫైనాన్స్ ఉద్యోగి తేజేశ్వర్ 2021లో రమ్యతో కులాంతర ప్రేమ వివాహం చేసుకుని హనుమకొండలో జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. ఆర్థిక సమస్యలు పెరిగిపోవడంతో ఇటీవల దంపతుల మధ్య గొడవలు జరగడంతో పెద్ద మనుషులు, మహిళా పోలీసుస్టేషన్‌లో కౌన్సిలింగ్ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన తేజేశ్వర్ మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చినట్లు చెప్పారు. తాను పనిచేసే సంస్థకు చెందిన అధికారి ఇంటికి వెళ్లి ద్విచక్ర వాహనం తీసుకున్న తేజేశ్వర్ రాత్రి 11 గంటల ప్రాంతంలో మొబైల్‌లో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లుగా వాట్సప్ స్టేటస్ పెట్టినట్లు సీఐ పేర్కొన్నారు. దీంతో భార్య, కుటుంబ సభ్యులు రాత్రి నుంచే అతని కోసం గాలించారని చెప్పారు. ఇదిలా ఉండగా బుధవారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఉర్సు గుట్ట ఫ్లైఓవర్ సమీపంలో డౌన్ లైన్‌లో రైలు పట్టాలపై మృతదేహం ఉందనే సమాచారంతో వరంగల్ జీఆర్‌పీ హెడ్‌కానిస్టేబుల్ కె.భాస్కర్ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా తల, మొండెం వేరుపడి ఉందని సీఐ చెప్పారు. రైలు పట్టాల సమీపంలో పార్కు చేసిన ద్విచక్ర వాహనం ఆధారంగా మృతుడిని కొంగర తేజేశ్వర్‌గా గుర్తించి కుటుంబసభ్యులు, బంధువులకు సమాచారమిచ్చినట్లు తెలిపారు. ఎంజీఎం ఆస్పత్రి మార్చురీలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తండ్రి రవిందర్‌కు అప్పగించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బుధవారం ఉదయం తేజేశ్వర్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోందని సీఐ జి.నరేష్ తెలిపారు. అతనికి భార్య రమ్య, 11 నెలల పాప ఉందని చెప్పారు.



తేజేశ్వర్ (ఫైల్)

కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను గెలిపించుకుందాం

▸▸ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండా సురేఖ

వరంగల్ సిటీ, మే 1: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించుకుందామని, అందరు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బుధవారం వరంగల్ ఓసిటీ క్యాంపు కార్యాలయంలో మంత్రి సురేఖ, కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి వరంగల్ తూర్పు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో తన గెలుపు కోసం ఎలాగైతే కష్టపడ్డారో అదే స్ఫూర్తితో కష్టపడి కడియం కావ్యను గెలిపించుకోవాలన్నారు. ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓటేసే విధంగా చేయాలన్నారు. కడియం కావ్యను గెలిపించుకోవడమే కాదు దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చూడాలన్నారు. దానికి మీరంతా కష్టపడి పనిచేస్తే సాధ్యమవుతుందన్నారు. కడియం కావ్య మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్ చెప్పే మాయమాటలు వినే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందని తెలిపారు. పార్టీని గెలిపించేందుకు అందరు కష్టపడి పనిచేయాలని, తన గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బూత్ కమిటీలను నియమించారు. సమావేశంలో డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మంత్రి ఎదుటే నాయకుల వాగ్వాదం

మంత్రి సురేఖ వరంగల్ తూర్పు నియోజకవర్గం కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలను నియమించే క్రమంలో పాత, కొత్త నాయకుల మధ్య తమ వారికి చోటు కల్పించాలని మంత్రిని కోరడంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. పదేళ్లు అధికారంలో లేకున్నా పార్టీని పట్టుకుని ఉన్నామని, కొండా సురేఖ గెలుపు కోసం కష్టపడ్డామని పాత నాయకులు వాగ్వాదానికి దిగారు. పనిచేసి పార్టీకి ఓట్లు వేయించే సత్తా ఉన్న వారికి అవకాశం కల్పించాలని కొత్త వారు..ఇలా నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ముఖ్యంగా కరాటే ప్రభాకర్, శామంతుల శ్రీనివాస్, తత్తరి లక్ష్మణ్, జన్నుభాస్కర్, మరికొందరు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కమిటీలలో తమ వారికి అవకాశం కల్పించేందుకు ప్రయత్నించారు. దీంతో మంత్రి సురేఖ జోక్యం చేసుకుని అందరికీ న్యాయం చేస్తామనడంతో సర్దుకున్నారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొమురయ్య

సంగెం, మే 1: ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంగెం మండల కేంద్రానికి చెందిన మెట్టుపల్లి కొమురయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కొమురయ్య నిరంతరం పాటుపడుతున్నారని, ఇందుకు గాను జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు వారు పేర్కొన్నారు. కాగా, తన నియామకానికి సహకరించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

గీసుగొండ, మే 1: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రజనీకాంత్(28) అనే యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన ప్రకారం... రజనీకాంత్‌కు వివాహం కాకపోవటంతో మానసిక వేదనతో మద్యానికి బానిసయ్యాడు. ఏప్రిల్ 24న వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఇంటికి వస్తూ మార్గమధ్యలో మద్యం సేవించి ఇంటికి వచ్చి పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. సోదరుడు లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్‌కుమార్ తెలిపారు.

యువతి ఆత్మహత్య

గీసుగొండ, మే1: మండలంలోని రెడ్డిపాలెంకు చెందిన పాలెపోగు నాగజ్యోతి(18) ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన ప్రకారం... ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా వినుకొండ గ్రామానికి చెందిన పాలెపోగు రంజిత్ భార్య పద్మ, ఇద్దరు కుమార్తెలతో మూడేళ్ల క్రితం రెడ్డిపాలెంకు వచ్చి కూలీపనులు చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో రంజిత్ కుమార్తె నాగజ్యోతికి సమీప బంధువుతో రెండేళ్ల క్రితం నిశ్చితార్థం చేశారు. కొద్ది నెలలకు రంజిత్ పెద్ద అల్లుడు అకాల మరణం చెందాడు. దీంతో నాగజ్యోతితో వివాహం చేయమని తల్లి తేల్చిచెప్పింది. నాగజ్యోతి మానసిక వేదనతో మంగళవారం ఆత్మహత్య చేసుకొంది. తండ్రి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

▸▸ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

మట్టెవాడ, మే 1 : వరంగల్ తూర్పులో అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడంపై ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. బుధవారం వరంగల్ శివనగర్‌లోని సాయి కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, కేసులు, అరెస్టులకు భయపడేది లేదన్నారు. 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అక్రమ అరెస్టును ఖండిస్తున్నామని తెలిపారు. వరంగల్ తూర్పులో ప్రజాస్వామ్యం లేదన్నారు. అధికార పార్టీకి పోలీసులు వంత పాడుతున్నారని, బలవంతంగా కార్పొరేటర్ రవిపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించినట్లు ఆరోపించారు. ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి.. చివరికి ఇబ్బంది పడేది పోలీసులేనని గుర్తుంచుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. నగరంలో తాగునీటి సమస్య నెలకొందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బీఆర్‌ఎస్ కార్పొరేటర్లను బెదిరించి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్నారని నరేందర్ ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రజాక్షేత్రంలో పోరాడుతామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో మరుపల్ల భాగ్యలక్ష్మి, కార్పొరేటర్లు బోగి సువర్ణ సురేశ్, దిడ్డి కుమారస్వామి, తుమికి రమేశ్‌బాబు, నీలం రాజ్‌కిశోర్, క్యాతం రంజిత్ కుమార్, పవన్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

కడియం కావ్య గెలుపునకు కృషి చేయాలి

▸▸ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

పోచమ్మమైదాన్, మే 1: వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మూడవ డివిజన్ ఆరెపల్లిలో బుధవారం వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకుడు బుద్దె పెద్దన్న, స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణిఅనిల్‌ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించి మాట్లాడారు. కార్యకర్తలు క్రియాశీలకంగా పని చేయాలని, వర్ధన్నపేట నుంచి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ ఆదాం, రహీమొద్దీన్, మేకల కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి

▸▸ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



మచ్చాపూర్‌లో మాట్లాడుతున్న ధర్మారెడ్డి

గీసుగొండ, మే 1 : బీఆర్‌ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని కొమ్మాల, దస్రూతండా, సూర్యతండా, విశ్వనాథపురం, మచ్చాపూర్, హర్జ్యాతండా, అనంతారం, ఎలుకుర్తి, ఆరెపల్లి, బొడ్డుచింతలపల్లి, మొగిలిచర్ల, రెడ్డిపాలెం, పోతరాజుపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాయ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు ఇప్పటికే గ్రహించారన్నారు. బీఆర్‌ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోలీస్ ధర్మారావు, మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, కార్యదర్శి వేణుగోపాల్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, రాజయ్య, ప్రకాష్, నాగేశ్వర్‌రావు, మురళి, రఘు, చిన్ని, మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ రమేష్, కార్పొరేటర్ మనోహర్ పాల్గొన్నారు.

సివిల్ ర్యాంకర్ కిరణ్‌ను సన్మానించిన చల్లా

అనంతారం గ్రామానికి చెందిన సివిల్ ర్యాంకర్ సయింపు కిరణ్‌కుమార్‌ను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బుధవారం సన్మానించారు. మండలంలో అనంతారం గ్రామం నుంచి మొదటి సారిగా సివిల్ ర్యాంకు సాధించటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కిరణ్ తల్లిదండ్రులు ప్రభాకర్, జయలక్ష్మిలను కూడా అభినందించారు.

క్రెడిట్ కార్డుల అప్పులు తీర్చలేక..

▸▸ వరంగల్‌లో యువకుడి ఆత్మహత్య



విష్ణువర్ధన్ (ఫైల్)

కరీమాబాద్, మే 1 : ఆన్‌లైన్ యాప్, క్రెడిట్ కార్డుల ద్వారా తీసుకున్న రుణాన్ని సమయానికి చెల్లించలేక ఆర్థిక సమస్యలతో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వరంగల్ జిల్లా కేంద్రంలోని కరీమాబాద్ జన్మభూమి జంక్షన్ ప్రాంతంలో బుధవారం చోటుచేసుకుంది. మిల్స్‌కాలనీ సీఐ మల్లయ్య తెలిపిన వివరాల ప్రకారం... వరంగల్‌లోని కరీమాబాద్ జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన కమ్మంపాటి యాకయ్యకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో రెండవ కుమారుడైన విష్ణువర్ధన్ (23) ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కొద్ది నెలల క్రితం ఆన్‌లైన్‌లో ఉన్న యాప్‌లు, క్రెడిట్ కార్డుల ద్వారా రుణం తీసుకున్నాడు. సకాలంలో రుణాలను చెల్లించలేకపోయాడు. దీంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ మనస్తాపానికి గురైన విష్ణువర్ధన్ ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో బుధవారం తెల్లవారుజామున ఉరివేసుకొని చనిపోయాడు. ఉదయం కుటుంబ సభ్యులు లేచే సరికి విష్ణువర్ధన్ ఉరివేసుకొని కనిపించడంతో కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ విషయం తెలుసుకున్న మిల్స్‌కాలనీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఎంజీఎం ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కాగా, విష్ణువర్ధన్ ఆత్మహత్యతో కరీమాబాద్ జన్మభూమి జంక్షన్‌లో విషాదం నెలకొంది.

జడ్పీ పాఠశాల హెచ్‌ఎంగా రమేష్‌బాబు

పర్వతగిరి, మే 1 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎంగా పాక రమేష్‌బాబు బుధవారం నియమితు లయ్యారు. గతంలో ఇక్కడ హెచ్‌ఎంగా విధులు నిర్వర్తించిన రమేష్ బాబు తిరిగి రెండోసారి హెచ్‌ఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు - మన బడి - మన బాధ్యతగా భావించి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంచి ఉన్నత విద్యాప్రమాణాలను అందించడా నికి కృషిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు

వర్ధన్నపేట రూరల్, మే 1 : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బుధవారం పట్టణంలోని డీసీ తండాకు చెందిన పలు పార్టీల నాయకులు బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా దయాకర్ రావు వారిని పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బీఆర్‌ఎస్‌కు మంచి రోజులు వస్తాయని, నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలన్నారు.

కాంగ్రెస్‌లో ప్రొటోకాల్ రగడ..!

• ఎమ్మెల్యే నాగరాజును నిలదీసిన నేతలు



ఎమ్మెల్యే నాగరాజుతో వాగ్వాదం చేస్తున్న నాయకులు

వర్ధన్నపేట రూరల్, మే 1 : పట్టణంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశంలో ప్రొటోకాల్ రగడ రాజుకుంది. బుధవారం వర్ధన్నపేట ఏబీఎస్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కాంగ్రెస్ మీటింగ్‌లో నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. కొత్త నాయకులను అందల మెక్కించి, కష్టపడిన పాత నాయకులను తొక్కేస్తున్నారంటూ కొందరు నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును నిలదీశారు. పార్టీకోసం పని చేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే విలువ లేకుండా చేయడం సరికాదని ప్రశ్నించారు. సమావేశాల్లో ఫ్లెక్సీల్లో, ప్రచార రథాల్లో పార్టీ నేతల ఫొటోలను ప్రొటోకాల్ ప్రకారం పెట్టడం లేదని మండిపడ్డారు. దీంతో సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య విస్తుపోయారు. ఈ క్రమంలో నాయకులు, కొందరు కార్యకర్తలు వాగ్వాదానికి దిగిన వారికి నిలువరించగా, ఎమ్మెల్యే నాగరాజుతో పాటు ముఖ్య నాయకులు సమావేశం నుంచి వెళ్లిపోయారు.

హాజరుకాని జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

వర్ధన్నపేట సమావేశానికి కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరదరాజేశ్వర్ రావు హాజరు కాలేదు. సొంత గ్రామంలో జరిగిన ఈ సమావేశానికి వారు హాజరు కాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ క్రమంలో కొందరు జిల్లా అధ్యక్షురాలితో పాటు మండల నాయకులకు, గ్రామాల నాయకులకు విలువ ఇవ్వడం లేదని, ఎమ్మెల్యే నాగరాజుపై ఆరోపణలుచేశారు. దీనిపై వరదరాజేశ్వర్‌రావును సంప్రదించగా వర్ధన్నపేట సమావేశం గురించి తమకు ఆలస్యంగా సమాచారం ఇచ్చారని, మధ్యాహ్నం 12గంటల సమయంలో ఎమ్మెల్యే ఫోన్ చేశారని, కానీ తాము ఇతర కార్యక్రమాల్లో ఉండడం వల్ల హాజరు కాలేకపోయామని సమాధానమిచ్చారు.

5 నుంచి స్పోకెన్ ఇంగ్లీష్ ఉచిత తరగతులు

నర్సంపేట టౌన్, మే 1 : నర్సంపేట పట్టణంలోని లీడ్ లైబ్రరీలో ఈ నెల 5 నుంచి ఈ నెల 30వ తేది వరకూ ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వ ఆంగ్ల ఉపాధ్యాయుడు, లీడ్ గ్రామీణ గ్రంథాలయాల రూపకర్త కాసుల రవికుమార్ బుధవారం తెలిపారు. 5న ఉదయం 9 గంటలకు తరగతులు ప్రారంభమవుతాయని ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 7981068048 తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గత 18 సంవత్సరాలుగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

యోగేశ్వర్‌కు సన్మానం



యోగేశ్వర్‌ను సన్మానిస్తున్న జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ బాధ్యులు

నర్సంపేట టౌన్, మే 1 : అంతర్జాతీయ టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికైన సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన తుప్పాటి యోగేశ్వర్‌ను జిల్లా టార్గెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మినీ స్టేడియం ఆవరణలో బుధవారం సన్మానించారు. గత అక్టోబర్ నెలలో మహారాష్ట్రలోని షిరిడీలో నిర్వహించిన జాతీయ స్థాయి టార్గెట్ బాల్ సబ్ జూనియర్స్ క్రీడా పోటీల్లో తెలంగాణ తరుపున ప్రాతినిధ్యం వహించిన యోగేశ్వర్ ఉత్తమ ప్రతిభను కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యోగేశ్వర్‌ను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టార్గెట్ బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్‌గౌడ్, గుండేటి రవీందర్‌గౌడ్, ఈసాల లక్ష్మయ్య, ఉడుత శ్రీకాంత్, యాట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మే డే వేడుకలు



నర్సంపేటలో ఎర్రజెండా ఎగురవేస్తున్న సీపీఐ రాష్ట్రసమితి సభ్యుడు రమేశ్

నర్సంపేట, మే 1 : నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మేడే వేడుకలను పలు పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ ఎర్ర జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వర్గ సభ్యుడు అక్కపల్లి రమేశ్, గడ్డం యాకయ్య, మియాపురం గోవర్ధన్, పాలక కవిత, ఇల్లందుల సాంబయ్య, ఐత యాకూబ్, స్వామి, సోములు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వరంగల్ రోడ్‌తో పాటు 11సెంటర్లలో సీపీఎం ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య మాట్లాడుతూ ప్రజలు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే డే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు కొరబోయిన కుమారస్వామి, గడ్డమీది బాలకృష్ణ, కందికొండరాజు, హన్మకొండ సంజీవ, రుద్రారపు లక్ష్మి, వజ్జంతి విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు. బీఆర్‌టీయూ అనుబంధ హమాలి యూనియన్, ఆటో రిక్షా, ప్రైవేటు స్కూల్ డ్రైవర్స్ యూనియన్, ఐస్ క్రీమ్ వర్కర్స్ యూనియన్ల ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌టీయూ జిల్లాఅధ్యక్షుడు గోనె యువరాజ్. హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, భవన నిర్మాణ సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేశ్, వడిచర్ల శ్రీనివాస్, పెరుమాండ్ల రవి, మాదాసి నర్సింగరావు, సమ్మయ్య , మేడిద శ్రీనివాస్ పాల్గొన్నారు. పట్టణంలో ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడెం మల్లేశం, ఈర్లపైడి, ఎల్లన్న, రాంచందర్, భూమా అశోక్, యాకన్న, శ్రీను, మల్లయ్య, జనార్దన్, రమేశ్, పోషాలు, గాదం రవి తదితర కార్మిక సంఘం నాయకులు ఎర్రజెండాలు ఎగురవేశారు. ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మహ్మద్‌రాజా సాహెబ్, కొత్తకొండ రాజమౌళి, ఉప్పుల పద్మ, ఎండి మాషూక్, యాకయ్య, మోటం సురేశ్, మల్లేష్, జన్ను జమున, తదితర కార్మికులు పాల్గొన్నారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అడ్డూరి రాజు ఆధ్వర్యంలో జవహర్ లాల్, బుచ్చన్న, రరాజేందర్, మనోహరచారి, లింగన్న, కొత్తపల్లి రవి, పైడి, కుమార్‌తో పాటు ఆసంఘం నాయకులతో కలిసి రాజు ఎర్రజెండాను ఎగుర వేశారు.

• నల్లబెల్లి : మండలంలో మేడే వేడుకలను కార్మికులు ఘనంగా జరిపారు. రుద్రగూడెంలో కార్మికులంతా జెండాను ఎగరవేసి, కార్మికుల ఐక్యత వర్ధిలాలి అంటూ రోడ్‌షోను నిర్వహించారు.సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి కడియాల మనోహర్ మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు, హమాలీ కార్మికులు, తదితర కార్మిక వర్గాలు పాల్గొన్నాయి.

• నెక్కొండ : మండలంలోని వివిధ గ్రామాల్లోని పురవీధుల్లో కార్మిక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికుల ఆధ్వర్యంలో మేడే జెండాలను ఏగరవేసి ర్యాలీలను నిర్వహించారు. బూర్గుపల్లి లక్ష్మయ్య స్మారక స్థూపం ఎదుట సొసైటీ చైర్మన్ మారం రాము జెండా ఆవిష్కరించారు. సీపీఎం, సీఐటీయూ, కమ్యూని స్టు నాయకులు జల్లి బుచ్చయ్య, వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులు ఈదునూరి వెంకన్న పాల్గొన్నారు. జీపీ కార్మిక సంఘం నాయకులు చాగంటి వెంకటయ్య, ఈదునూరి సాయిలు, శ్రీనివాస్, మధార్, రాంనర్సమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయుసీ ఆధ్వర్యం లో జరిగిన మేడే కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, ఈదునూరి అనిల్, వినయ్, గుమాస్తాల యూనియన్ అధ్యక్షుడు చొప్పరి మధు, రామారపు లింగులు, రఘు, హమాలీ ఫెడరేషన్ నాయకులు పెద్దకాసు మల్లయ్య, శ్రీమన్‌నారాయణ, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అధ్యక్షుడు మార్త లక్ష్మన్, నాయకులు జమాల్, బత్తుల గిరిబాబు, కుమార్, మార్త మధు, రాజు, రవీందర్, శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.

• ఖానాపురం : మండలంలోని పలు గ్రామాల్లో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహిచారు. ఖానాపురం, బుధరావుపేట, ధర్మరావుపేట,అశోక్‌నగర్, మంగళవారిపేట, కొత్తూరులో ఏఐఎఫ్‌టీయూ(న్యూ), సీపీఐఎంఎల్, తెలంగాణ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు మేడే జెండాలను ఆవిష్కరించారు. తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా నాయకుడు ఈరెల్లి రాంచందర్, ఏఐఎఫ్‌టీ యూ (న్యూ) అనుబంధ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు పోశాలు మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కందుల లింగయ్య, పుల్లయ్య, కుమార్, రమేష్, చంద్రమౌళి, సాంబయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

• చెన్నారావుపేట: మండలంలోని ఉప్పరపల్లి, కోనాపురం, లింగాపురం, చెన్నారావుపేట,జల్లి పలు గ్రామాల్లో మేడే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. సీపీఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రహీం, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు అందే లక్ష్మీనారయణ, సీపిఏ పార్టీ ఆధ్వర్యంలో, మండల కేంద్రంలో తాపీ మేస్త్రీ వర్కర్స్ యూనియన్ వారి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బండి ఉపేందర్, గ్రామ కార్యదర్శి బండి శ్రీనువాస్, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో పరికి మధుకర్, పాపయ్యపేటలో ఎంసీఐయూ నాయకులు కన్నం వెంకన్నలు కార్మిక జెండాలను ఎగురవేశారు.

• దుగ్గొండి: మండలంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు రెబల్లే, బల్వంతాపురం, అడవిరంగాపురం, తిమ్మంపేట సీపీఎం ఆధ్వర్యంలో, రేకంపల్లి, తిమ్మంపేట, తొగర్రాయి,వెంకటాపురం, లక్ష్మీపురం, అడవి రంగాపురం, ఐఎఫ్‌టీయూ(న్యూ)ఆధ్వర్యంలో తిమ్మంపేట, గిర్నిబావి, రేకంపల్లి, వెంకటా పురం, రైస్‌మిల్లులో మేడే జెండాలు ఎగుర వేశారు. తిమ్మంపేటలో ఆటో కార్మికులు ఆటో ర్యాలీచేసి మేడే జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ)డివిజన్ కార్యదర్శి ఎండీ రాజాసాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు నాగెల్లి కొంరయ్య, కుసుంబ బాబురావు, మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్, బత్తిని కుమారస్వామి, ఎల్లబోయిన రాజు, మాజీ సర్పంచ్‌లు ఎండీ హుస్సేన్, గీసుపాక కొంరయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు, పుచ్చకాయల చంద్రారెడ్డి, మండల కార్యదర్శి బొల్ల సాంబయ్య, చల్లా నర్సింహారెడ్డి, పుచ్చకాయల కృష్ణారెడ్డి, కోడెం రమేశ్, అక్కపెల్లి సుధాకర్ ఏఐఎఫ్‌టీయూ (న్యూ) మండల కార్యదర్శి గాదం రవి, భూమ అశోక్, నల్లగొండ రాజ్ కుమార్, నగేష్, కుమారస్వామి, అనిత, చిరంజీవి పాల్గొన్నారు.

• పర్వతగిరి : కార్మిక దినోత్సవ వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. హమాలీలు, కూలీల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్మికజెండాలను ఆవిష్కరించారు. మండలంలోని వడ్లకొండలో ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ జెండా ఆవిష్కరించారు. చింత నెక్కొండలో గ్రామీణ హితకారిణి సేవా సంఘం అధ్యక్షుడు గటికె మల్లయ్య జెండా ఆవిష్కరించారు.

• వర్ధన్నపేట రూరల్ : మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని కొత్తపెల్లిలో పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ కన్నా జెండా ఎగురవేశారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి తుమ్మల సాంబయ్య జెండా ఎగురవేశారు. పట్టణంలో హమాలీ, తాపీ మేస్త్రి సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తుమ్మల విజయ్, సుంకరి భిక్షపతి, సుంకరి స్వామి, తాళ్లపెల్లి యాదగిరి, స్వామి, సాయి, నాగరాజు, మల్లయ్య స్వామిరాయుడు పాల్గొన్నారు.

• రాయపర్తి : మండలంలోని ఆయా గ్రామాలతో పాటు మండల కేంద్రంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని మైలారం సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి జెండా ఎగురవేశారు. సన్నూరు, జయరాం తండాల్లో ఎంసీపీఐ (యూ)ఆధ్వర్యంలో మండల కార్యదర్శి గుగులోతు అరుణ్ నాయక్ ఆధ్వర్యంలో జెండాఎగురవేశారు. హమాలీ సంఘం, భవన నిర్మాణ కార్మిక సం ఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి.

కాంగ్రెస్ గెలిస్తేనే మహిళలకు సంక్షేమ పథకాలు

మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి

చెన్నారావుపేట, మే 1 : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తేనే నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావటం ఖాయమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే నిరుపేద మహిళలకు ఏడాదికి రూ.1లక్ష అందిస్తామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఐదు గ్యారెంటీ పథకాలను అందిస్తామన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీలకు న్యాయం చేస్తామన్నారు. బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాల్లో పేదలకు చేసిందేమి లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠంను చెప్పాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అందించే బాధ్యత తనదేనన్నారు. ఉపాధిహామీ పథకంలో రోజుకు ప్రతీ కూలీకి రూ.400లను అందిస్తామన్నారు. కార్యకర్తలు బలరాం నాయక్‌ను 70వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి అనిల్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారి ప్రతినిధి తక్కళ్లపెల్లి రవిందర్‌రావు, పీసీసీ సభ్యుడు రంజిత్‌రెడ్డి, పాల్వాయి శ్రీనువాస్, పెండం రామనంద్, దేవేందర్‌రావు, మోహన్ లాల్. సంగులాల్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, నర్సంపేట మండల ఉపాధ్యాక్షుడు గజ్జి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్, జిల్లా మహిళ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, సాంబలక్ష్మి, పావని, కుండె కుమారస్వామి, జోరు వీరయ్యగౌడ్, భిక్షపతి, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పాటుపడేది కాంగ్రెస్ పార్టీ

నెక్కొండ : దేశంలో నాటి ఇందిర గాంధీ పాలన నుంచి పేదల సంక్షేమం కోసం అహర్నిశలు పాటు పడుతున్న ఏకైన పార్టీ కాంగ్రెస్ అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని దీక్షకుంటలో వివిధ పార్టీల నాయకులు కారు కరుణాకర్, జమాండ్ల రంజిత్, పోనకంటి ఏసు, ఉప్పలయ్య, పరుశురాములు, నర్సింహాస్వామి, కనకమ్మ, కుమారస్వామి, ఐలయ్య, మహేందర్, శ్రీను , రాములు తదితరులు పార్టీలో చేరగా ఎమ్మెల్యే బుధవారం వారికి పార్టీ కండువాలను కప్పినారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్‌గాంధిని ప్రధాన మంత్రి చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేస్తూ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నర్సంపేట టీపీసీసీ మెంబరు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మండల పార్టీ అధ్య క్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, డీసీసీ కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, నాయకులు రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, కెవి సుబ్బారెడ్డి, రావుల మైపాల్‌రెడ్డి, మెర్గు కుమారస్వామి, కొండల్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి మృతికి కారణమైన క్లినిక్ సీజ్

వర్ధన్నపేట రూరల్, మే 1 : వైద్యం వికటించి, యువకుడి మృతికి కారణమైన లక్ష్మిశ్రీ క్లినిక్‌ను బుధవారం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు సీజ్‌చేశారు. ఆర్ఎంపీ ఆడెపు శ్రీనివాస్ వైద్యం చేయడం వలన పట్టణానికి చెందిన కత్తి నవీన్ మృతిచెందిన ఘటన పై వైద్య అధికారులు స్పందించి, ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు ఇంజక్షన్లు వేయడానికి అనర్హులని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రామారావుతండాలో చోరీ

నల్లబెల్లి, మే 1 : మండలంలోని రామారావుతండాలో చోరీ జరిగిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... రామారావుతండాకు చెందిన ధరావత్ లోకేష్ తన ఇంటికి తాళం వేసి, కుటుంబ సభ్యులతో అత్తగారి ఇల్లు ములుగు మండలం చింతకుంట గ్రామానికి మంగళవారం సాయంత్రం వెళ్లాడు. తిరిగి బుధవారం ఉదయం రామారావుతండాలోని తన ఇంటికి వచ్చేసరికి, ఇంటి తాళం పగలగొట్టబడి ఉంది. దీంతో అనుమానం వచ్చిన లోకేష్ వెంటనే ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువా డోర్ తెరిచి ఉంది. బీరువాలో ఉన్న రూ.75 వేలతో పాటు, ఒక తులం బంగారం, రెండు జతల చెవి కమ్మలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. చోరీకి గురైన నగదు డబ్బులు, బంగారం మొత్తం విలువ రూ. 1లక్ష 33 వేలు ఉంటుందన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ధరావత్ లోకేష్ బుధవారం ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు ఎస్సై రామారావు చోరీకి గురైన ఇంటిని పరిశీలించారు. త్వరలోనే దొంగలను గుర్తించి బాధితుడికి న్యాయం చేస్తానని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



నాచినపల్లిలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలన చేస్తున్న పరిశీలకులు రచిత్ రాజ్, ఉమాకాంత్ త్రిపతి

దుగ్గొండి, మే 1 : మండలంలోని నాచినపల్లి, రేకంపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ఎన్నికల పరిశీలకులు రచిత్‌రాజ్, ఉమాకాంత్ త్రిపతి సందర్శించి పరిశీలన చేశారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన వసతులు ఆర్‌డీవో కృష్ణవేణి, తాహసీల్దార్ రవిచంద్రారెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఏసీపీ కిరణ్ కుమార్, సీఐ రాజగోపాల్, ఎస్సై పరమేశ్‌లు ఉన్నారు.

దాడికి పాల్పడిన వారిపై అట్రాసిటీ కేసు

చెన్నారావుపేట, మే 1: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఓ దళితునిపై దాడికి పాల్పడిన నలుగురిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుచేసినట్లు ఎస్సై గూడ అరుణ్ కుమార్ బుధవారం తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన మంద మధుకర్‌ను పాత కక్షలను దృష్టిలో పెట్టుకొని వట్టె శ్రీనువాసరెడ్డి, రవికిరణ్, రాజిరెడ్డి, కర్ణాకర్‌రెడ్డిలు ఇటీవల దాడికి పాల్పడటం జరిగింది. బాధితుని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నలుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

దేశాభివృద్ధి మోదీ పాలనతోనే సాధ్యం

నెక్కొండ, మే 1 : భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నరేంద్రమోదీతోనే సాధ్యమవుతుందని నెక్కొండ మండల బీజేపీ అధ్యక్షుడు సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దీక్షకుంటలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు లేని సమయంలో కూలీలకు పనులు కల్పించుటకు ఉపాధి హామీ పథకం అమలుకు బీజేపీ ప్రభుత్వం కోట్ల రూపాయల నిధును కేటాయిస్తున్నట్లు తెలిపారు. మోదీని మరోసారి ప్రధాన మంత్రిగా ఎన్నుకోనుటకు గాను మహబూబాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్‌ను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాపాక సందీప్, నాయకులు అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, కక్కెర్ల అనిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యం

• హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

రాయపర్తి, మే 1 : కాంగ్రెస్ పార్టీతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పోతురెడ్డిపల్లి పరిధిలోని వెంకట్రాం తండా, మాంజా తండా, గాంగ్ తండా, పెద్ద తండాల్లో 400 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి పాలన పట్ల ప్రజలు సముచింతగా ఉన్నారని, 100 రోజుల పాలన అందరికీ సంతృప్తిని ఇచ్చిందన్నారు. బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల కుట్రలను తిప్పి కొట్టే విధంగా ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం తండాలో గిరిజన మహిళలతో కలిసి ఝాన్సీ రెడ్డి వారి సాంప్రదాయ నృత్యాలు చేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హమ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లకావత్‌సమ్మక్క, గిరికత్తుల ఎల్లయ్య, నర్సింహరెడ్డి గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నంది అవార్డు గ్రహీతకు సన్మానం

వర్ధన్నపేట రూరల్, మే 1 : మండలంలోని కట్య్రాలకు చెందిన నంది అవార్డు గ్రహీత శ్రీపాద సతీష్‌ను బుధవారం ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలుగు సంస్కృతి, సాహితి సేవా ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ మాచవరం గౌరిశంకర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చిక్కడపల్లిలో త్యాగరాజగానసభకళాభవన్‌లో జాతీయస్థాయి నంది అవార్డును ప్రముఖ పండితుడు దైవజ్ఞ శర్మ, జబర్దస్త్ కమెడియన్ అప్పారావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు బుధవారం సతీష్ హన్మకొండలోని సుబేదారి క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో డీసీసీబీచైర్మన్ మార్నేని రవీందర్‌రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మానీ శేఖర్‌రావు, ఐనవోలు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గన్నారంలో పోలీసుల కళాజాత

రాయపర్తి, మే 1 : మండలంలోని గన్నారంలో మంగళవారం రాత్రి పోలీసులు కళాజాత నిర్వహించారు. వర్ధన్నపేట సీఐ సూర్యనారాయణ మాట్లాడుతూ వరంగల్ సీపీ ఆదేశాల మేరకు పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత ఏర్పాటు చేసి ప్రజల్లో చైతన్యం వచ్చేలా చేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, డయల్ 100, బాల్య వివాహాలు, బాల కార్మికులు, సీసీ కెమెరాలు, గుట్కా, గంజాయి డ్రగ్స్ వల్ల ప్రజలకు కలిగే ఇబ్బందులను వివరించారు. కార్యక్రమంలో ఎస్ఐ సందీప్ కుమార్, కళా బృందం సభ్యులు నాగమణి, విలియమ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బ్యాలెట్ యూనిట్ల పరిశీలన

వరంగల్ కలెక్టరేట్, మే 1: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానంలో 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లను ఉపయోగించాల్సిన పరి స్థితి ఏర్పడిందని వరంగల్ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపా రు. బుధవారం వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌లో అదనంగా స్వీకరించిన వెయ్యి బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఇంజనీర్లచే మొదటి దశ చెకింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ మొదటి దశ చెకింగ్ పూర్తయిన తర్వాత రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించి జిల్లాలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్లు కేటాయిస్తామని తెలిపారు. కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, తహసీ ల్దార్ ఇక్బాల్, డిప్యూటీ తహసీల్దార్ రంజిత్, కాంగ్రెస్, బీఎస్పీ, వైఎస్ఆర్‌సీపీ, ఎంఐఎం పార్టీల ప్రతినిధులు రాజేష్, అనిల్‌కుమార్, రజినీకాంత్, కుసుమ శ్యాంసుందర్, ఫైజు ద్దీన్, వినోద్‌కుమార్, ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అబ్జర్వర్లు

వరంగల్ కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.దిలీబన్ పరిశీలించారు. స్టాటిక్ సర్వైలెన్స్, వీడియో సర్వైలెన్స్ బందాల లైవ్ స్ట్రీమింగ్‌ను పరిశీలించి కంట్రోల్ రూమ్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. సమగ్ర కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా పలు సూచనలు చేశారు. 1950 టోల్‌ఫ్రీ నెంబరు 143 ఫిర్యాదులు, సి-విజిల్ ద్వారా 41, సోషల్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 1, రాత పూర్వకంగా 3, ఎన్‌జీఎస్ పోర్టల్ ద్వారా మొత్తం 817ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించి నట్లు నోడల్ అధికారి వివరించారు. అనంతరం ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.దిలీబన్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో జరిగే ఎన్నికల కోడ్ ఉల్లం ఘనలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో శ్రీనివాస్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, పుష్ప, సంజీవరెడ్డి, కంట్రోల్ రూమ్ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ సభకు తరలిన నాయకులు

నెక్కొండ, మే 1 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మహబూబాబాద్‌లో నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభ, రోడ్డు షోకు బుధవారం నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి రెండువేల ఐదువందల మంది కార్యకర్తలు తరలివెళ్లారు.

• నల్లబెల్లి : మహబూబాబాద్‌లో నిర్వహించే కేసీఆర్ రోడ్‌షో, సభకు మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలంలోని నల్లబెల్లి, రుద్రగూడెం, నారక్కపేట, మూడుచెక్కలపల్లి, రేలకుంట తదితర గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు రోడ్‌షోకు తరలివెళ్లారు.